అక్షర దర్బార్
వెల ₹5
www.aksharadarbar.com
voice of the people
శుక్రవారం 7, ఫిబ్రవరి 2025 | సంపుటి :01 | సంచిక :01 | పేజీలు :05

## ఆశావహులకు షాక్

- మంత్రివర్గ విస్తరణ ఇప్పట్లో లేనట్లే..
- తాను ఎవరి పేర్లు ప్రతిపాదించడం లేదు
- ఎవరు ఉండాలో హైకమాండ్ నిర్ణయిస్తుంది
- రాహుల్‌తో తన అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే తనేకేంటి ?
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్
- ఢిల్లీ పర్యటనలో సీఎం బిజీబిజీ..
- అగ్రనేతలతో వరుస భేటీలు
- పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్ హాజరు..

04

## నలుగురు మావోయిస్టుల అరెస్ట్

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లలో అదుపులోకి..
- అరెస్ట్ అయిన వారిలో ఇద్దరు మహిళలు
- కరపత్రాలు పంపిణీ చేసేందుకు వస్తుండగా పట్టివేత

03



## పీసీసీ కార్యవర్గం కొలిక్కి !

- ఒకటి రెండు రోజుల్లో ప్రకటన !
- నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్స్..
- ఎస్సీ, ఎస్టీ, ఓసీ, మైనార్టీలకు ఛాన్స్
- రేసులో జిల్లా నుంచి రాజేందర్‌రెడ్డి, బలరాంనాయక్ !
- ఓసీ, ఎస్టీ కోటాలో ఇద్దరికి అవకాశం
- సీనియర్ డీసీసీ ప్రెసిడెంట్‌గా నాయినికి ప్రత్యేక గుర్తింపు
- బీసీ కోటాలో తనకు ఇవ్వాలని కోరుతున్న బస్వరాజు సారయ్య !
- 17 నుంచి 20 మంది ఉపాధ్యక్షులపైనా ఫోకస్
- ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్ నుంచి ఒకరు !
- పదవుల పందేరంపై కాంగ్రెస్ పార్టీలో ఉత్కంఠ

03

టీపీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చింది. రేపు, లేదా ఎల్లుండి ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఈసారి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించనున్నట్లు తెలుస్తోంది. సామాజిక సమీకరణాలు బేరీజు వేసుకొని ఈ నియామకాలు చేపట్టనున్నట్లు సమాచారం. పీసీసీ చీఫ్‌గా బీసీ వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ ఉన్నందున వర్కింగ్ ప్రెసిడెంట్స్‌గా ఎస్సీ, ఎస్టీ, ఓసీ, మైనార్టీ వర్గాలకు కేటాయించనున్నారు. ఆయా వర్గాల నుంచి నలుగురు నేతలను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించనున్నారు. పార్లమెంట్ సెగ్మెంట్ల వారీగా మొత్తం 17 నుంచి 20 వరకు ఉపాధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉంది. కాగా వర్కింగ్ ప్రెసిడెంట్ రేసులో జిల్లా నుంచి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మానుకోట ఎంపీ బలరాంనాయక్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఓసీ, ఎస్టీ కోటాలో ఈ ఇద్దరికీ ఛాన్స్ దక్కనుందనే ప్రచారం జరుగుతోంది. అదే విధంగా బీసీ కోటా నుంచి తన పేరు పరిశీలించాలని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హైకమాండ్‌ను కోరుతున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా పదవుల పందేరంపై కాంగ్రెస్ నేతలతోపాటు శ్రేణుల్లోనూ ఉత్కంఠ నెలకొంది. -అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి



# అక్రమాస్తులు రూ. 50 కోట్లు !

### డీటీసీ పుప్పాల శ్రీనివాస్ ఇంట్లో నోట్ల కట్టలు

వరంగల్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ పుప్పాల శ్రీనివాస్ ఇంట్లో ఏసీబీ దాడులు కలకలం రేపాయి. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఫిర్యాదుతో హనుమకొండ జిల్లా కేంద్రం పలివేల్పులలోని డీటీసీ నివాసంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. పక్కా సమాచారంతో హన్మకొండతోపాటు హైదరాబాద్, కరీంనగర్, జగిత్యాలలోని శ్రీనివాస్ బంధువుల ఇండ్లలోనూ నాలుగు టీంలు ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. అయితే లెక్కకు మించిన ఆస్తులున్నట్లు ఏసీబీ సోదాల్లో వెల్లడైనట్లు తెలిసింది. సుమారు యాభై కోట్ల రూపాయల మేరకు పైగా ఆస్తులను శ్రీనివాస్ కూడబెట్టినట్లు ఏసీబీ విచారణలో వెల్లడైనట్లు సమాచారం. అంతేగాక.. సోదాల సందర్భంగా భారీగా నగదుతోపాటు బంగారం, వెండి ఆభరణాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ అధికారిగా పనిచేసిన పుప్పాల శ్రీనివాస్ గతేడాది ఫిబ్రవరిలో వరంగల్ జిల్లాకు బదిలీపై వచ్చారు. ఆదాయానికి మించి అక్రమాస్తులు కూడబెట్టారని ఆయనపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాగా.. వరంగల్ డీటీసీ నివాసాల్లో ఏసీబీ దాడులు రవాణాశాఖలో తీవ్ర కలకలం రేపాయి. ముఖ్యంగా అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. – అక్షరదర్బార్, హన్మకొండ



- భారీగా బంగారం, వెండి ఆభరణాలు !
- అధికారులు అవాక్కయ్యేలా ఆదాయానికి మించి ఆస్తులు
- వరంగల్ జిల్లా రవాణా అధికారి నివాసంలో అవినీతి నిరోధకశాఖ దాడులు
- హన్మకొండ, హైదరాబాద్, కరీంనగర్, జగిత్యాలలో తనిఖీలు
- పక్కా సమాచారంతో ఏకకాలంలో సోదాలు
- దాడులు జరుగుతున్నా రెచ్చిపోతున్న లంచావతారులు
- నెల రోజుల్లోనే ఏసీబీ వలలో 20 మంది..
- జనవరి 6న పట్టుబడిన తొర్రూరు సీఐ జగదీష్
- 2024లో పట్టుబడిన ప్రభుత్వ ఉద్యోగులు 159 మంది
- టోల్ ఫ్రీ నంబర్ 1064కు పెరిగిపోతున్న ఫిర్యాదులు

02

శుక్రవారం
07.02.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# అక్రమ ఆస్తులు రూ. 50 కోట్లు !

- డీటీసీ పుప్పాల శ్రీనివాస్ ఇంట్లో నోట్ల కట్టలు
- భారీగా బంగారం, వెండి ఆభరణాలు !
- అధికారులు అవాక్కయ్యేలా ఆదాయానికి మించి ఆస్తులు
- వరంగల్ జిల్లా రవాణా అధికారి నివాసంలో అవినీతి నిరోధకశాఖ దాడులు
- హన్మకొండ, హైదరాబాద్, కరీంనగర్, జగిత్యాలలో తనిఖీలు
- పక్కా సమాచారంతో ఏకకాలంలో సోదాలు
- దాడులు జరుగుతున్నా రెచ్చిపోతున్న లంచావతారులు
- నెల రోజుల్లోనే ఏసీబీ వలలో 20 మంది..
- జనవరి 6న పట్టుబడిన తొర్రూరు సీఐ జగదీష్
- 2024లో పట్టుబడిన ప్రభుత్వ ఉద్యోగులు 159 మంది
- టోల్ ఫ్రీ నంబర్ 1064కు పెరిగిపోతున్న ఫిర్యాదులు



అక్షరదర్బార్, హన్మకొండ: వరంగల్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ పుప్పాల శ్రీనివాస్ ఇంట్లో ఏసీబీ దాడులు కలకలంరేపాయి. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఫిర్యాదుతో హనుమకొండ జిల్లా కేంద్రం పలివేల్పులలోని డీటీసీ నివాసంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. పక్కా సమాచారంతో హన్మకొండతోపాటు హైదరాబాద్, కరీంనగర్, జగిత్యాలలోని శ్రీనివాస్ బంధువుల ఇండ్లలోనూ నాలుగు టీంలు ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. అయితే లెక్కకు మించిన ఆస్తులున్నట్లు ఏసీబీ సోదాల్లో వెల్లడయినట్లు తెలిసింది. సుమారు యాభై కోట్ల రూపాయల మేరకుపైగా ఆస్తులను శ్రీనివాస్ కూడబెట్టినట్లు ఏసీబీ విచారణలో వెల్లడైనట్లు సమాచారం. అంతేగాక.. సోదాల సందర్భంగా భారీగా నగదుతో పాటు బంగారం, వెండి ఆభరణాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ అధికారిగా పనిచేసిన పుప్పాల శ్రీనివాస్ గతేడాది ఫిబ్రవరిలో వరంగల్ జిల్లాకు బదిలీపై వచ్చారు. ఆదాయానికి మించి అక్రమాస్తులు కూడబెట్టారని ఆయనపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాగా.. వరంగల్ డీటీసీ నివాసాల్లో ఏసీబీ దాడులు రవాణాశాఖలో తీవ్ర కలకలంరేపాయి. ముఖ్యంగా అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

### జనవరిలో 17 మంది..

ఈ ఏడాది ప్రారంభం నుంచి జనవరి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 20 కేసులను ఏసీబీ అధికారులు నమోదు చేశారు. ఫిబ్రవరిలో ఇప్పటి వరకు మరికొందరు లంచగొండి ఆఫీసర్లు ఏసీబీ వలకు చిక్కారు. అధికారులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని వారి నుంచి రూ. కోటి 45 లక్షలకుపైగా స్వాధీనం చేసుకున్నారు. వివిధ శాఖలకు చెందిన మొత్తం 17 మంది ప్రభుత్వ ఉద్యోగులు, ముగ్గురు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ట్రాప్ కేసులతోపాటు అవినీతి అధికారులపై ఒక ఆదాయానికి మించిన కేసు, మూడు క్రిమినల్ మిస్ కండక్ట్, మూడు రెగ్యులర్ ఎంక్వయిరీ కేసులు, మరో మూడు డిస్క్రీట్ ఎంక్వైరీ కేసులను నమోదు చేశామని ఏసీపీ డీజీ విజయ్ కుమార్ ఇటీవల మీడియాకు వెల్లడించారు. జనవరి 6న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు సీఐ జగదీష్ రూ. 2 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన సంగతి తెలిసిందే. లంచం డిమాండ్ చేసే అధికారులపై ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### 2024లో ఏసీబీ మొత్తం 152 కేసులు..

2024లో ఏసీబీ మొత్తం 152 కేసులు నమోదు చేసింది. 223 మంది నిందితులను అరెస్టు చేసింది. 129 ట్రాప్ కేసుల్లో 200ల మంది నిందితులను అరెస్టు చేయగా వీరిలో 159 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. 2024లో నమోదు చేసిన 129 ట్రాప్ కేసుల్లో తెలంగాణ ఏసీబీ మొత్తం రూ. 82 లక్షలపైగా నగదును స్వాధీనం చేసుకుంది. పట్టుకున్న నగదులో రూ. 64 లక్షలు ఫిర్యాదుదారులకు తిరిగి చెల్లించింది. 11 కేసుల్లో రూ. 97 కోట్ల విలువైన అక్రమస్తులను నిందితుల ఆస్తులకు అటాచ్ చేసింది.



విరాళం అందజేస్తున్న జాటోత్ హుసేన్ నాయక్

## దుర్గమ్మ గుడి నిర్మాణానికి విరాళం

అక్షర దర్బార్, కేసముద్రం : కేసముద్రం మండలం కొత్తూరు బద్రుతండాలో మాజీ వార్డ్ సభ్యులు బానోత్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ గుడికి జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుసేన్ నాయక్ శుక్రవారం బారీ విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు రూ.25 వేల నగదును అందజేశారు. విరాళాన్ని అందజేసిన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుసేన్ నాయక్‌కు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భాషా, రమేష్, భాషా, ప్రభాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఫోన్ లో అధికారులతో మాట్లాడుతున్న ఎర్రబెల్లి

## పంటలెండుతున్నయ్.. ఆదుకో దయన్న

### మాజీ మంత్రి ఎర్రబెల్లికి కర్కాల రైతుల వినతి

అక్షర దర్బార్,తొర్రూరు : మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మండలంలోని కర్కాల గ్రామానికి చెందిన రైతులు ఫోన్ చేసి సాగునీరు లేక తమ పంట పొలాలు ఎండిపోతున్నాయని, పాలేరులో (బయ్యన్న వాగు) నీరు లేక కళ తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించిన మాజీ మంత్రి హుటాహుటిన గ్రామానికి చేరుకుని రైతుల సమస్యలను తెలుసుకొని పైఅధికారులకు ఫోన్ చేసి ఎస్ఆర్ఎస్పీ నీటిని విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సీఈ, ఎస్ఈ అధికారులు రెండు రోజుల్లో నీళ్లు వస్తాయని హామీ ఇచ్చారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## విలేజ్ కేసముద్రం అభివృద్ధికి రూ.2.50 కోట్లు మంజూరు



వేం నరేందర్ రెడ్డిని కలిసిన గ్రామస్తులు

అక్షర దర్బార్, కేసముద్రం: కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విలేజ్ కేసముద్రం అభివృద్ధికి ప్రభుత్వం నుంచి రూ.2.50కోట్ల నిధులను ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి మంజూరు చేయించారు. ఈ సందర్భంగా విలేజ్ కేసముద్రం ముఖ్య నాయకులు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని అర్వనపల్లి గ్రామంలోని తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంకపల్లి నారాయణరెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి,కనుకుల రాంబాబు,గ్రామ పెద్దలు పోలపల్లి చెన్నారెడ్డి,సట్ల నరసయ్య,కొప్పుల వెంకట్ రెడ్డి,కదిరే చక్రపాణి,బుర్ర నాగిరెడ్డి,పోలేపల్లి యాకూబ్ రెడ్డి,కొలిపాక బాబు,కమటం సురేందర్, పోలపల్లి సంజీవరెడ్డి,కాటం రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీమా డబ్బులు అందజేత



బీమా డబ్బులు అందజేస్తున్న సంఘం సభ్యులు

అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర పురుషుల పొదుపు సంఘం సభ్యుడు కోట మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. కాగా మృతుడి భార్య పద్మకు సంఘం అధ్యక్షుడు కందికొండ రవీందర్ అధ్యక్షతన దుగ్గొండి సమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ చేతులమీదుగా సామూహిక నిధి పథకం రూ.60 వేలు, అభయనిధి పథకం రూ.10 వేలు శుక్రవారం సంఘ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తుత్తురు రవీందర్,సంఘ పాలకవర్గ సభ్యులు భూతం లింగమూర్తి,పిండి రఘు, బుట్టి రాజు,బూస రమేష్, కాటబత్తిని ప్రకాష్, నల్లబెల్లి సుమన్ పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

అక్షర దర్బార్, మహబూబాబాద్ : కురవి మండలంలో శుక్రవారం పలు ఆశ్రమ పాఠశాలలను కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు, విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.



విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న మురళీనాయక్

## అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే

అక్షర దర్బార్, మహబూబాబాద్ : గూడూరు మండలం దామరవంచ గిరిజన గురుకులంలో ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురై గూడూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మురళి నాయక్ శుక్రవారం ఆస్పత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. కొంతమంది అధికారులు నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని, గత ప్రభుత్వంలోలాగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు.

## పీసీసీ కార్యవర్గం

# కొలిక్కి !

### ఒకటి రెండు రోజుల్లో ప్రకటన !

- నలుగురు వర్కింగ్ ప్రసిడెంట్స్..
- ఎస్సీ, ఎస్టీ, ఓసీ, మైనార్టీలకు ఛాన్స్
- రేసులో జిల్లా నుంచి రాజేందర్ రెడ్డి, బలరాంనాయక్ !
- ఓసీ, ఎస్టీ కోటాలో ఇద్దరికి అవకాశం
- సీనియర్ డీసీసీ ప్రెసిడెంట్‌గా నాయినికి ప్రత్యేక గుర్తింపు
- బీసీ కోటాలో తనకు ఇవ్వాలని కోరుతున్న బస్వరాజు సారయ్య !
- 17 నుంచి 20 మంది ఉపాధ్యక్షులపైనా ఫోకస్
- ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్ నుంచి ఒకరు !
- పదవుల పందేరంపై కాంగ్రెస్ పార్టీలో ఉత్కంఠ





అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: టీపీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చింది. రేపు, లేదా ఎల్లుండి ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఈసారి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించనున్నట్లు తెలుస్తోంది. సామాజిక సమీకరణాలు భేరీజు వేసుకొని ఈ నియామకాలు చేపట్టనున్నట్లు సమాచారం. పీసీసీ చీఫ్‌గా బీసీ వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ ఉన్నందున వర్కింగ్ ప్రెసిడెంట్స్‌గా ఎస్సీ, ఎస్టీ, ఓసీ, మైనార్టీ వర్గాలకు కేటాయించనున్నారు. ఆయా వర్గాల నుంచి నలుగురు నేతలను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించనున్నారు. పార్లమెంట్ సెగ్మెంట్ల వారీగా మొత్తం 17 నుంచి 20 వరకు ఉపాధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉంది. కాగా వర్కింగ్ ప్రసిడెంట్ రేసులో జిల్లా నుంచి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి, మానుకోట ఎంపీ బలరాంనాయక్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఓసీ, ఎస్టీ కోటాలో ఈ ఇద్దరికీ ఛాన్స్ దక్కనుందనే ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా బీసీ కోటా నుంచి తన పేరు పరిశీలించాలని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హైకమాండ్‌ను కోరుతున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా పదవుల పందేరంపై కాంగ్రెస్ నేతలతోపాటు శ్రేణుల్లోనూ ఉత్కంఠ నెలకొంది.

### రేసులో వీళ్లే..

పీసీసీ వర్కర్ ప్రెసిడెంట్ పోస్టులకు పలువురు రేసులో ఉన్నారు. ఎస్సీ సామాజికవర్గం కోటాలో అట్లూరి లక్ష్మణ్ కుమార్ కు పదవి దక్కే అవకాశం ఉంది. ఓసీ కోటాలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నాయిని రాజేందర్ రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. మైనార్టీ వర్గం నుంచి భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజారుద్దీన్, నాంపల్లి నుంచి పోటీ చేసి ఓడిన ఫిరోజ్ ఖాన్ పేర్లు వినిపిస్తున్నాయి. అదేవిధంగా ఎస్టీలకు సంబంధించి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టు ఈసారి లంబాడా సామాజిక వర్గానికి కేటాయించే ఛాన్స్ ఉన్నట్లు తెలిసింది. ఇందులో మహబూబాబాద్ మాజీ ఎంపీ బలరాంనాయక్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గతంలో పీసీసీ అధ్యక్షుడి రేసులోనూ మాజీ ఎంపీ బలరాంనాయక్ పేరు వినిపించింది. అయితే బీసీ వర్గానికి ఆ పదవి కట్టబెట్టడంతో ఈసారి వర్కింగ్ ప్రసిడెంట్ దక్కే చాన్స్ ఉంది. అదేవిధంగా నాయిని రాజేందర్‌రెడ్డికి వర్కింగ్ ప్రసిడెంట్ మిస్సయితే మళ్లీ డీసీసీ పగ్గాలు అప్పగించే అవకాశం ఉంది. రాష్ట్రంలోని అందరి డీసీసీ అధ్యక్షుల కంటే ఎక్కువకాలం పనిచేసిన సీనియర్ ప్రసిడెంట్‌గా నాయినికి ప్రత్యేక గుర్తింపు ఉంది.



మహేశ్ కుమార్ గౌడ్ తో భేటీ అయిన రంజిత్ రెడ్డి


## టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాసం రంజిత్ రెడ్డి

అక్షర దర్బార్,తొర్రూరు : నెల్లికుదురు మండలం రామన్న గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసం రంజిత్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్ లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. తాను కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశానని, జరగబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు.

## నలుగురు మావోయిస్టుల అరెస్ట్

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లలో అదుపులోకి..
- అరెస్ట్ అయిన వారిలో ఇద్దరు మహిళలు
- కరపత్రాలు పంపిణీ చేసేందుకు వస్తుండగా పట్టివేత

అక్షరదర్బార్, కొత్తగూడెం: మావోయిస్టు పార్టీకి చెందిన నలుగురు దళ సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సబంధించిన వివరాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల సీఐ రాజు వర్మ వెల్లడించారు శుక్రవారం ఉదయం సీఆర్పీఎఫ్ పోలీసులతో కలిసి ఎస్ఐ నర్సిరెడ్డి తాలిపేరు ప్రాజెక్టు సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులను చూసి పారిపోతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి పాలిథిన్ కవర్లను స్వాధీనం చేసుకొని చూడగా అందులో మావోయిస్టులకు సంబంధించిన కరపత్రాలు లభించాయి. అనంతరం వారిని విచారించగా వారు గత కొంతకాలంగా మావోయిస్టు పార్టీలో దళ సభ్యులుగా పని చేస్తున్నట్లు తేలింది. ఛత్తీస్‌గఢ్ పామిడి ఏరియా కమిటీ డీవీసీ సుక్కి ఆదేశాల మేరకు కరపత్రాలు వేయడానికి వస్తున్నట్లు తెలిపారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో ఇద్దరు మహిళా నక్సలైట్లు ఉన్నారు.





## త్యాగరాజ కీర్తనలు

# ఆలపించిన కలెక్టర్ ప్రావీణ్య

- ఘనంగా విద్యారణ్య సంగీత నృత్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

అక్షరదర్బార్, హనుమకొండ : హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం ఆడిటోరియంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విద్యారణ్య ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సంగీత, నృత్య కార్యక్రమాలు అలరించాయి. కలెక్టర్ ప్రావీణ్య ముఖ్య అతిథిగా పాల్గొని కళాకారులతోపాటు కళాశాల అధ్యాపక బృందంతో కలిసి త్యాగరాజ కీర్తనను ఆలపించారు. అదేవిధంగా విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న కళాకారులందరికీ కలెక్టర్ ప్రావీణ్య అభినందనలు తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, కళాకారులందరికీ స్వర్ణోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు అధ్యాపకులు భాస్కర్, అనుముల యోష, హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఓని విజయ్ తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం
07.02.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



## మంత్రివర్గ విస్తరణ

# ఇప్పట్లో లేనట్లే..



ఖర్గేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

- తాను ఎవరి పేర్లు ప్రతిపాదించడం లేదు
- ఎవరు ఉండాలో హైకమాండ్ నిర్ణయిస్తుంది
- రాహుల్‌తో తన అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే తనకేంటి ?
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్
- ఢిల్లీ పర్యటనలో సీఎం బిజీబిజీ..
- అగ్రనేతలతో వరుస భేటీలు
- పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్ హాజరు..

అక్షరదర్బార్, న్యూఢిల్లీ: మంత్రి పదవులపై ఆశపెట్టుకున్న ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్‌రెడ్డి షాక్ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటింది. పదేళ్ల తర్వాత పవర్‌లోకి రావడంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మంత్రి పదవులపై ఆశలు పెట్టుకున్నారు. రేపో మాపో మంత్రివర్గాన్ని విస్తరిస్తారని ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈక్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేల ఆశలపై నీళ్లు చల్లారు. ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ లేనట్లేనని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. అంతేగాక మంత్రివర్గంలో ఎవరెవరు ఉండాలో అధిష్టానానిదే నిర్ణయం అని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణ కోసం తాను ఎవరి పేర్లు ప్రతిపాదించడం లేదని కుండబద్దలు కొట్టారు. ప్రభుత్వం, పార్టీ నిర్ణయాలు అధిష్టానం దృష్టిలో ఉంటాయని, వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడం ఉండదని సీఎం స్పష్టం చేశారు.

### అలాంటి నిర్ణయాలు ఉండవు..

ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి శుక్రవారం మీడియాతో చిట్ చాట్ చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే వెళ్తామని రేవంత్ తెలిపారు. త్వరగా అరెస్ట్ చేయించి జైలులో వేయాలనే ఆలోచన తమకు లేదన్నారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పని చేస్తున్నామన్నారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకునే కులగణన చేశామని చెప్పారు. కులగణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారని తెలిపారు. కులగణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లయిందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ తాను కోరలేదని ఆయన తెలిపారు. రాహుల్‌తో తన అనుబంధంపై తెలియని వాళ్లు మాట్లాడితే తనకేంటి? అని ప్రశ్నించారు. ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్టానం దృష్టిలో ఉంటాయని సీఎం రేవంత్ చెప్పారు. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే తన లక్ష్యమని అన్నారు. పని చేసు కుంటూ పోవడమే తనకు తెలుసన్నారు. ప్రతి ఒక్క విమ ర్శకు స్పందించాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు.

### కేసీ వేణుగోపాల్, ఖర్గేతో భేటీ

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల ఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఇప్పటికే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జు ఖర్గేతోపాటు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తో నేతలు వేర్వేరుగా సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు పలువురు ఎంపీలు ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, స్థానిక సంస్థల ఎన్నికలు, పీసీసీ కార్యవర్గం కూర్పు వంటి పలు కీలక అంశాలు వీరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పీసీసీ కార్యవర్గాన్ని ఒకటి లేదా రెండో రోజుల్లో ప్రకటించే అవకాశమున్నట్లు సమాచారం. మీడియా సమావేశంలోనే ముఖ్యమంత్రి ఈ విషయాన్ని స్పష్టం చేశారు.



రంజిత్ రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ఘనంగా పీసీసీ సభ్యుడు రంజిత్ రెడ్డి బర్త్ డే..

అక్షర దర్బార్, నెక్కొండ : టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నెక్కొండ మండలం పత్తిపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సొంటిరెడ్డి యమున భర్త టీపీసీసీ సభ్యుడు రంజిత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఫోన్లో ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## ఢిల్లీకి తీన్మార్ మల్లన్న

- షోకాజ్ నోటీసులపై హైకమాండ్ కు ఫిర్యాదు
- బీసీ జాతీయ నేతలతోనూ భేటీ
- కాంగ్రెస్ లో కాకరేపుతున్న పరిణామాలు



అక్షరదర్బార్, న్యూఢిల్లీ: కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పంచాయితీ ఢిల్లీకి చేరింది. ఈ రోజు మధ్యాహ్నం ఆయన రాజధానికి బయలుదేరి వెళ్లారు. బీసీ కుల గణన సర్వేపై అధిష్టానానికి ఆయన ఫిర్యాదు చేసే అవకాశాలు ఉన్నాయి. అలాగే బీసీ జాతీయ నేతలతోనూ భేటీ కానున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే మల్లన్న రెండు రోజులు ఇక్కడే మకాం వేయనున్నట్లు సమాచారం. అయితే కాంగ్రెస్ పార్టీ షోకాజ్ నోటీస్ ఇచ్చిన నేపథ్యంలో మల్లన్న ఢిల్లీ పర్యటనపై ఉత్కంఠ నెలకొంది. షోకాజ్ నోటీసులు, మల్లన్న ఢిల్లీ ప్రయాణం నేపథ్యంలో జరుగుతున్న పరిణామాలు కాంగ్రెస్‌లో హాట్‌టాపిక్‌గా మారుతున్నాయి.

## సీఎం రేవంత్ రెడ్డి బీసీల పక్షపాతి

- మాజీ ఎంపీ వీహెచ్ హనుమంతరావు

అక్షర దర్బార్, హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి బీసీల పక్షపాతి అని మాజీ ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. గాంధీ భవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీకి బీసీల రిజర్వేషన్ల అమలు ఇష్టం లేదని, ఆపార్టీపై బీసీలు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర హోం మంత్రి పదవిలో ఉండి అమిత్ షా.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను అవమానించారని, దీనిపై ఇప్పటి వరకు అమిత్ షా క్షమాపణలు చెప్పాలేదని మండిపడ్డారు. సూర్యాపేట, గజ్వేల్ సభకు తాను పూర్తి మద్దతు ఇస్తున్నట్టు వీహెచ్ స్పష్టం చేశారు.



## ప్రైవేటు వైద్యులు నిబంధనలు పాటించాలి

- డీఎంహెచ్ఓ గుండాల మురళీధర్
- బాలాజీ ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ

అక్షర దర్బార్, తొర్రూరు: ప్రైవేటు ఆసుపత్రిల్లో వైద్యులు నిబంధనలు పాటించాలని జిల్లా వైద్యాధికారి గుండాల మురళీధర్ తెలిపారు. తాజాగా పట్టణంలోని బాలాజీ ఆసుపత్రిలో వైద్యం వికటించి బాలుడు మృతి చెందిన ఘటనలో శుక్రవారం ఆయన ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రి నిర్వాహకులతో మాట్లాడి ఘటనపై ఆరా తీశారు. ప్రైవేటు ఆసుపత్రులు నిబంధన మేరకే వైద్యం అందించాలని, అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## కేటీఆర్ అరుదైన ఘనత

- ఐబీసీ -2025 సదస్సుకు ముఖ్య అతిథిగా ఆహ్వానం
- పదేళ్ల పారిశ్రామిక ప్రగతి స్ఫూర్తిదాయకమని కితాబు



అక్షరదర్బార్, హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు మరో అంతర్జాతీయ ఆహ్వానం అందింది. IBC-2025 సదస్సులో ముఖ్య అతిథిగా ప్రసంగించాలని అమెరికాలోని నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీ ఆహ్వానం పలికింది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దిగ్గజ కంపెనీల పెట్టుబడులు ఆకర్షించడం అద్భుతమని ప్రశంసించింది. హైదరాబాద్ యువతకు ఉపాధి అవకాశాల గనిగా తీర్చిదిద్దారని, తెలంగాణ పదేళ్ల పారిశ్రామిక ప్రగతి స్ఫూర్తిదాయకమని అభినందించింది.

## బ్రహ్మోత్సవాలకు రండి

- కుడా చైర్మన్ ఇనగాలకు ఆహ్వానం

అక్షరదర్బార్, గీసుగొండ : మండలంలోని ఎల్కుర్తి (హవేళి) శ్రీవేణుగోపాలస్వామి సహిత శ్రీలక్ష్మీనరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం కుడా కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 10 నుంచి 13 వరకు కొనసాగే ఉత్సవాలకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ పూజారి, మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య తదితరులున్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915